నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
సోమవారం | 02 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం

నవతెలంగాణ-రామచంద్రాపురం:

ఇంటి తాళాలు పగలగొట్టి 15 తులాల బంగారం దొంగతనానికి గురైన సంఘటన రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోనికి వెళితే... పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భారతి నగర్ డివిజన్ పరిధి ఎల్ఐజి కాలనీలో నివాసం ఉంటున్న గైక్వాడ్ శ్రీను బొంబే కాలనీలో ఉంటున్న తల్లిదండ్రుల నివాసానికి భార్య అర్చనతో కలిసి శనివారం రాత్రి వెళ్లారు. తిరిగి ఆదివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఎల్ఐజి కాలనీలో తన ఇంటికి వెళ్లి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా 15 తులాల బంగారం దొంగతనం అయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయగా. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు.



ఎరుపెక్కిన... గజ్వేల్ రహదారులు



- మహాసభ సందర్భంగా భారీ ర్యాలీ
- కదం తొక్కిన కళాకారులు
- ర్యాలీలో అరుణ పతాకాల రెపరెపలు
- వందలాదిగా హాజరైన ప్రజానీకం



నవతెలంగాణ-మర్కుక్/గజ్వేల్

సిద్దిపేట జిల్లా 3వ మహా సభల సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం గజ్వేల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలోని కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో ఆదివారం సీపీఐఎం జిల్లా 3వ మహాసభలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభానికి ముందు గజ్వేల్ పట్టణంలోని ఆంధ్రా బ్యాంకు నుంచి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణం వరకు వందలాది మంది ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబూని భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అగ్ర భాగాన సీపీఐ(ఎం) తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, సీపీఐ(ఎం) కార్యదర్శివర్గసభ్యులు సందబోయిన ఎల్లయ్య, శశిధర్, గోపాల స్వామి, భాస్కర్, గజ్వేల్ మండల కార్యదర్శి రంగారెడ్డి, సీఐటీయూ నాయకులు బండ్ల స్వామి, మర్కుక్ మండల నాయకురాలు చెన్‌రాజ్ భాగ్యలక్ష్మీ ర్యాలీలో పాల్గొన్నారు. సుమారు 2 కిలో మీటర్ల మేర సాగింది. ర్యాలీలో ప్రజానాట్యమండలి కళాకారులు చేసిన నృత్యం పట్టణ వాసులను ఆకర్షించింది. జనతా ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలని పేదలకు అండా ఎర్ర జెండానేనని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ మహాసభలో పాల్గొనడానికి సిద్దిపేట, చేర్యాల, జనగామ, కొమ్మురవెల్లి, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గ పరిసరాల గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా రాణె బ్రేక్ లైనర్ కంపెనీ కార్మికులు, సీఐటీయూ అనుబంధ సంఘాల అంగన్ వాడీ, ఆశావర్కర్లు, హమాలీ, ఎలక్ట్రికల్ యూనియన్ , గ్రామ పంచాయతీ కార్మికులు, మహాసభలకు హాజరయ్యారు. మహా సభల సందర్భంగా పట్టణంలో ప్రదాన కూడలన్ని ఎర్రజెండాలు, బ్యానర్‌లతో నిండిపోయాయి.

. అమరవీరుల స్తూపం ఆవిష్కరణ

మహాసభ ప్రారంభానికి ముందు అక్కడ ఎర్పాటు చేసిన అమర వీరుల స్తూపం వద్ద సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నక్క యాదవరెడ్డి జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకత్వం పాల్గొన్నారు. కమ్యూనిజం వర్ధిలాలని కార్మిక, కర్షక, శ్రామికవర్గం వర్ధిల్లాలని, ప్రజాస్వామ్యం వర్ధిలాలని నినదించారు. ఈ కార్యక్రమంలో ఆముదాల మల్లా రెడ్డి, సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మెకు కనకారెడ్డి, మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ, మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.మల్లేశం, నాయకులు నక్కల యాదవరెడ్డి, జిల్లా పర్శరాములు, రాళ్ళబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, అత్తెల్లి శారద, సింగిరెడ్డి నళీన, తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి సేవ చేయడానికి మొదటి ప్రాధాన్యత

వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బి శేషారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

దేశానికి సేవ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బి శేషారెడ్డి అన్నారు. ఆదివారం వంటిమామిడిలోని వెరిటాస్ పాఠశాలలో నిప్పులేని వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా దేశానికి సేవ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తర్వాతే కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులలో ఉత్తేజం నింపడం, తద్వారా భవిష్యత్తులో వారు రాణించేలా తీర్చిదిద్దడం గొప్ప అవకాశమన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 30-40 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 4 ప్రాంతాలు ఉత్తరం, తూర్పు, పడమర, దక్షిణంలోని భేల్ పూరీ, పానీ పూరీ, తెలంగాణ పచ్చి పులుసు, ఆరోగ్యకరమైన బర్గర్. స్మోతీలు, శాండ్‌విచ్‌లు, వివిధ రకాల కేకులు మరియు స్వీట్లు, ఆంధ్రా దాదోజనం మొదలైన వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వెరిటాస్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వినోద్ వంగా, వైస్ ప్రిన్సిపాల్ ఎన్. మానస చౌదరి, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-పటాన్‌చెరు

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పటాన్‌చెరు పట్టణంలోని చైతన్య నగర్‌కు చెందిన మల్లేష్ (25) శనివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మండలంలోని పోచారంలో గల బంధువుల ఇంటికి బుల్లెట్‌పై వెళుతుండగా పటాన్‌చెరు పట్టణ శివారులో గల భారత్ పెట్రోల్ బంక్ జాతీయ రహదారిపై వెళుతుండగా వెనకాల నుంచి గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో తల చిద్రమై పోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-మునిపల్లి

మానసిక పరిస్థితి బాగా లేక విషయం తాగి ఓ వ్యక్తి మరణించిన సంఘటన మండలంలోని తాటిపల్లి గ్రామంలో జరిగింది. మునిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ నాయక్ కథనం ప్రకారం మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన కోవూరి పెంట గౌడ్ గత మూడు సంవత్సరాల క్రితం భార్య మరణించిన తర్వాత మానసిక పరిస్థితి బాగా లేక మద్యానికి బానిసై రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకుని అతడి కుమారుడు అనిల్ గౌడ్ చికిత్స నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా చికిత్స పొందుతూ పెంటా గౌడ్ ఆదివారం మరణించాడు. మృతుని కుమారుడు అనిల్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు.

శ్రీవెంకటేశ్వర థియేటర్లో కేసీఆర్ చిత్రం ఉచిత ప్రదర్శన

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

తెలంగాణ ఉద్యమమే శ్వాసగా ప్రత్యేక రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మహానీయుడు కేసీఆర్ అందించిన సంక్షేమ పాలన ఉద్యమ పోరాటం స్ఫూర్తిగా ఇటీవలే విడుదలైన కెసిఆర్ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర థియేటర్లో సోమవారం నుంచి బుధవారం వరకు ఉచిత ప్రదర్శన చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ముఖ్యఅతిథిగా రానున్నారని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు కెసిఆర్ అభిమానులు ఈ చిత్రాన్ని వీక్షించాలని కోరారు.

హైదరాబాద్ తరలి వెళ్లిన మాలలు



నవతెలంగాణ-మునిపల్లి:

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిరహించిన మాలల సింహా గర్జన సభకు మండలంలోని అన్ని గ్రామాల మాలలు ఆదివారం భారీ ఎత్తున తరలివెళ్లారు... ఈ సందర్భంగా మాలలు మాట్లాడుతూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిరహించిన మాలల సింహా గర్జన సభకు మాలలు స్వచ్ఛందగా బయలుదేరినట్లు తెలిపారు. మునిపల్లి మండలం నుంచి సుమారు రెండు వేల మంది తరలి వెళ్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండలంలోని మాలలు పాలొగొన్నారు.

హద్నూర్ స్టేషన్‌కు కానిస్టేబుల్‌ల నియామకం



నవతెలంగాణ-న్యాల్‌కల్

జిల్లా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పోలీస్ కానిస్టేబుల్ ట్రెనింగ్ పూర్తి చేసి నూతన పోలీస్ కానిస్టేబుల్ నియమించారు. హద్నూర్ పోలీస్ స్టేషన్‌కు పది మంది కానిస్టేబుళ్ళ, నలుగురు మహిళా కానిస్టేబుల్ హద్నూర్ పోలీస్ స్టేషన్‌కు నియమించినట్లు ఎస్ఐ చల్ల రాజశేఖర్ పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన కానిస్టేబుల్‌లు ఆదివారం విధుల్లో చేరారు. నిరంతరం ప్రజల కొరకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట నిఘా ఉంటుందని ఎస్ఐ అన్నారు . ప్రజల భద్రత కొరకు పోలీసుల సేవలు ఎంతో అవసరం నూతన కానిస్టేబుల్‌కు పలు సూచనలు చేశారు ..

ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్



- ప్రజలను పట్టించుకోకపోవడంతోనే కేసీఆర్‌ను గద్దె దించారు
- మరిన్ని పోరాటాలను నిర్మిస్తాం.
- సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య,
- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు





నవతెలంగాణ-గజ్వేల్/మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ప్రజా సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి సోయి లేదని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షత పార్టీ జిల్లా మూడవ మహాసభలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు హాజరైన నాగయ్య, చుక్కరాములు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు బస్సు ప్రయాణం మిగతా 6 గ్యారంటీలను అమలు చేయడం లేదన్నారు. గతంలో ఏ ఒక్క వర్గానికి కేసీఆర్ న్యాయం చేయలేకపోయారని అందుకే ఆయనను ఇంటికి పంపించారన్నారు. రెండు లక్షల లక్షల 95 వేలు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి కేవలం లక్ష ఇల్లు మాత్రమే పంపిణీ చేశారన్నారు. మిగతా ఇళ్లను పంపిణీ చేయకుండానే వదిలేశారన్నారు. రాష్ట్రంలో 31 లక్ష మందికి ఇల్లు లేదని, గత ప్రభుత్వం వీరినెవరిని పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని ఒకరి కూడా ఉద్యోగం ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. మోడీ పేదరిక నిర్మూలన చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని పది సంవత్సరాల్లో ఏమి చేశారని వారు ప్రశ్నించారు. ప్రతి కుటుంబానికి రూ.15 లకలు అకౌంట్ లో వేస్తామని, ఇప్పటివరకు ఒక్క వ్యక్తికి కూడా ఒక్క పైస వేయలేదన్నారు. భవన నిర్మాణ కార్మికులను ఈ ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. విద్యుత్, ఆర్టీసీ, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి, బీడీ తదితర సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆందోళన చెందారు. కార్మిక వర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. అధికారం కోసం వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు ఆ తర్వాత పట్టించుకోవడంలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిభారం మోస్తున్నప్పటికీ జీతాలు సకాలంలో ఇవ్వడం లేదన్నారు. ప్రజలకు ఎర్రజెండా అండదండగా ఉంటుందని వారు చెప్పారు. ప్రజా సమస్యలే ఏజెండాగామ ముందుకు వెళ్తామన్నారు. పోరుగడ్డగా పేరుగాంచిన సిద్దిపేటలో సీపీఐఎం కార్మిక వర్గానికి, ప్రజలకు అండగా ఉంటుందన్నారు. గతంలో ప్రాజెక్టుల కోసం భూములు తీసుకున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీసిన ఘనత సిపిఎం పార్టీకి ఉందన్నారు. భవిష్యత్తులో అనేక ప్రజా పోరాటాలను చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మెకు కనకారెడ్డి, మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ , మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.మల్లేశం, నక్కల యాదవరెడ్డి, జిల్లా పర్శరాములు, రాళ్ళబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, గోప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, అత్తెల్లి శారద, సింగిరెడ్డి నళీన, తిప్పారపు శ్రీనివాస్ , తదితరులున్నారు.

లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తాం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. ఆదివారం ఆశా యూనియన్ జిల్లా కమిటీ సమావేశం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2 నుంచి లెప్రసీ సర్వే చేయాలని ఆశలకు అధికారులు చెబుతున్నారని గతం రెండు సంవత్సరాల నుంచి సర్వే చేసిన డబ్బులు ఇప్పటి వరకు చెల్లించకుంటే ఎలా చేస్తారని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల సర్వే డబ్బులు రిలీజ్ చేస్తేనే సర్వే చేస్తామని లేకుంటే లేప్రోసి ఆర్ఐ సర్వేలు చేయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలని, ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద నాయకులు ప్రశాంతి, లక్ష్మి, శిరీష, గంగ, శశికళ, లక్ష్మీనరసమ్మ, హైమావతి, వైష్ణవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ చౌరస్తాలో బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్ లారీ

ప్రమాదంలో మంటలు అంటుకున్న బైక్



నవతెలంగాణ-మెదక్ డెస్క్ : తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తాలో ఆదివారం అతివేగంతో దూసుకొచ్చిన టిప్పర్ లారీ బైక్‌ను ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తూప్రాన్ పట్టణానికి చెందిన చాకలి దశరథ (55) తీవ్రంగా గాయపడ్డాడు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ టిప్పర్‌ను అతివేగంగా నడపి బైక్‌ను ఢీ కొట్టాడు. దీంతో టిప్పర్ లారీ టైర్ల కింద బైకు ఇరుక్కుపోయి కొద్ది దూరం లాక్కుపోవడంతో బైక్ నుంచి పెట్రోల్ లీకై ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించి బైక్‌కు అంటుకున్నాయి. బైక్ పై ప్రయాణిస్తున్న చాకలి దశరథ రెండు కాళ్లు పూర్తిగా నుజ్జునుజ్జు అయి తీవ్ర రక్తస్రావంతో తీవ్రంగా గాయాలయ్యాయి. ఒక కాలు నుంచి పూర్తిగా చర్మం విడిపోయింది. తూప్రాన్ నర్సాపూర్ చౌరస్తాలో ఈ రోడ్డు ప్రమాదం జరగడంతో అక్కడ ఉన్న ప్రజలు ఒక్క సారిగా ఉలిక్కిపడ్డారు. టిప్పర్ లారీ డ్రైవర్ సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ అతివేగంతో నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయడమే ఈ ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. నర్సాపూర్ చౌరస్తాలో ఎలాంటి ప్రమాద సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పప్రజలు వాపోతున్నారు. ప్రమాద సంఘటన అనంతరం స్థానికులు, పోలీసుల సహకారంతో గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బైక్‌ను ఢీ కొట్టిన టిప్పర్ లారీ,డ్రైవర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలి

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రామచందర్, ఎం. నర్సిములు



నవతెలంగాణ-సంగారెడ్డి

వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ హామీలో భాగంగా రూ.12 వేలు వెంటనే ఇవ్వాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రామచందర్, ఎం. నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రామచందర్, ఎం.నర్సిములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ భూములు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నిరంతరం పోరాడుతున్న సిపిఎంను ప్రజలు ఆదరించాలని, ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడంలో కీలకపాత్ర వహించిన సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభల జయప్రదానికి కూలీలందరూ ఆర్థిక సహకారాన్ని అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.ఏషోబు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, సుజాత,ఎం రాజు, షబానా, నర్సింలు, శేఖర్, జి రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-మెదక్ : ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా మండల స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన ఎస్. వి. శ్రీజ హీనజ, బి. సంగీతలకు మండల విద్యాధికారి పి. సుజాత బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విట్టల్ నాయక్, ఉపాధ్యాయులు శాంసన్ రెడ్డి,రమేష్ గౌడ్, మల్లికార్జున్, మౌలానా, వనరుల కేంద్రం సిబ్బంది యం. ఐ. ఎస్ శ్రీకాంత్ గౌడ్, సి ఆర్ పి ధర్మలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కంగ్టి మండలం రాజారాం తండా చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధిని పనులను చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో మణిరాం, పండరి, మలాఖాన్, శుభాష్, గురుదాస్, గోపాల్, సురేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పల్లవి పరశురాం మాజీ సర్పంచ్, ఖీరు నాయక్ మాజీ సర్పంచ్, గంగారాం మాజీ ఎంపీటీసీ, మనిరం, మన్న నాయక్, బాబు, నందేవ్, రవి, రాంకిషన్, కిషన్, దుంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నాగల్ గిద్ద మండల పరిధిలోని సక్రునాయక్ తండాలో ఆదివారం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రైతు ల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. అలాగే ప్రతి పంటకు మద్దతు ధర అందిస్తామన్నారు. సోయాబీన్ పంటకి ప్రభుత్వ మద్దతు ధర రూ.4892లను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుండె రావు పాటిల్, అనిల్ పాటిల్, మాజీ సర్పంచ్లు, రూప్ సింగ్ మాజీ జడ్పీటీసీ, మనోహర్ పాటిల్, అంజి రెడ్డి ఫ్యాక్స్ వైస్ చైర్మన్, సంతోష్, బస్వరాజు, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు, తదితర నాయకులు పాల్గొన్నారు..

4న గడ్డపోతారంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-జిన్నారం

మండలం పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామిక వాడలో ఈ నెల 4న ఆర్వీఎం ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కాశిపల్లి ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ అండ్ అడ్వకేట్ దండే రమాకాంత్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రధానంగా గడ్డపోతారంతో పాటుగా కిష్టయ్యపల్లి అలీనగర్ వావిలాల గ్రామాల ప్రజల సౌకర్యార్థం నిర్వహించనున్నట్లు చెప్పారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, మధుమేహం, కంటి సంరక్షణ పరీక్షలు, కార్డియాలజీ, పల్మోనాలజీ, క్యాన్సర్, మోకాళ్ల కీళ్ల నొప్పులు, ఇతర ప్రత్యేక చికిత్సలపై సంబంధిత విభాగాల డాక్టర్లు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. అవసరమైన వారికి ఆర్వీఎం ఆస్పత్రి ద్వారా చికిత్సలు ఆపరేషన్లు నిర్వహిస్తారన్నారు. త్వరలో బొల్లారం మున్సిపల్ లో కూడా భారీ మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ దండే రమకాంత్ తెలిపారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఉపాధ్యాయుల వేతనాలలో అవినీతి అవకాశం ఇవ్వద్దు

- టీఎస్ యుటిఎఫ్ డిమాండ్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యాయుల వేతన బిల్లులు మంజూరు విషయంలో ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వరాదని టీఎస్‌యూటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నారాయణఖేడ్ సబ్ ట్రెజరీ అధికారి మోతీరం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. బిల్లుల మంజూరు విషయంలో ఎలాంటి జాప్యం జరగదని తాము ఎవరిని డబ్బులు అడగలేదని మోతిరాం తెలిపారన్నారు. నూతన ఉపాధ్యాయులు తమ వేతన బిల్లుల విషయమై ఎవరికి ఎలాంటి రుసుములు చెల్లించుకోవాల్సిన అవసరం లేదని ఇప్పటికే చెల్లించిన వారు వాపస్ తీసుకోవాలని కోరారు. ట్రెజరీ అధికారులను కలిసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శి మడుపతి నరేష్, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి సింగ్, శ్రీరామ్ నాయక్, రాములు, రవీందర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మల్గి మల్లన్న జాతర కరపత్రం విడుదల



నవతెలంగాణ-న్యాల్‌కల్

మల్గి గ్రామంలో 7 తేదీ నుంచి 15వ తేదీ వరకు జరిగే మల్లన్న బోనాల జాతర కరపత్రం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు . మల్గి గ్రామ మల్లన్న జాతరకు ఏర్పాట్లు చేపట్టారు. జాతరకు పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు మారుతి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివ నంద శ్రీపతి, బడక రాజు, సిద్ధారెడ్డి, విట్టల్, అర్జున్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-మనూర్

మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన బోర్పల్లి రాంరెడ్డి మూడవ వర్ధంతి ఆదివారం జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమంలో నారాయణ ఖేడ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యేలు డా. పి. సంజీవ్ రెడ్డి, మదన్ మోహన్‌లు పాల్గొన్నారు. సమాధికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి పిసిసి శ్రీనివాస్ నాయకులు పి.సంగారెడ్డి, మాణిక్ రావ్, పాటిల్, కొండల్ రెడ్డి, నారాయణ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సభ్యులు జగదీష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.

రుణమాఫీ అందక రైతుల్లో అయోమయం



నవతెలంగాణ-న్యాల్‌కల్

రైతులు రుణమాఫీకి అర్హులుగా ఉన్నా కూడా ప్రభుత్వం రుణమాఫీ జాబితాలో పేర్లు లేకపోవడంతో రైతుల్లో అయోమయం నెలకొంది. అర్హులుగా ఉన్నప్పటికి వ్యవసాయ, బ్యాంకు అధికా రుల తప్పిదం వల్లనే రుణమాఫీ పొందలేకపోయారని చీకుర్తి గ్రామ రైతులు పట్లోల జనార్ధన్ రెడ్డి, రామ్ కిషన్ రావు, నజీర్ హైమద్ తెలిపారు. తమకు రుణ మాఫీ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆగ్ర హం వ్యక్తం చేశారు. అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని వారు కోరారు.

లోక కళ్యాణార్థం మహోత్సవాలు


- మాజీ శాసన మండలి ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతి నగర్ డివిజన్ ఎల్.ఐ.జి కాలనీలో గల కమ్యూనిటీ హాల్ వారు లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న కార్తికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీ శివ పార్వతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మెన్ భూపాల్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేస్తున్న మహోత్సవాలు అందరినీ ఒక తాటి పైకి తీసుకువచ్చి సద్భావన, స్నేహభావం ఏర్పడుతుందన్నారు. అంతకుముందు బొంబాయ్ కాలనీలో గల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన లక్ష దీపోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య నాయకులు కుమార్ గౌడ్, చంద్రశేఖర్ గుప్తా, ప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా దారుణ హత్య



నవతెలంగాణ-హత్నూర

మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని నస్తీపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి నిర్మానుష్య ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు మహిళను హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఆదివారం తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై సుభాష్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. జిన్నారం సీఐ నయాముద్దీన్ ఘటనా స్థలానికి చేరుకొని పోలీస్ జాగిలాలతో విచారణ చేపట్టారు. మృతురాలి వయసు 25-35 సంవత్సరాలు ఉంటుందని, చెవులకు మాటీలు, కాళ్లకు కడియాలు, మృతురాలి శరీరంపై ఆకుపచ్చ చీం ఉందని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు హత్నూర పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మొబైల్ నంబర్లు 8712656730, 8712656752, 8712661845 సంప్రదించాలని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యథేచ్ఛగా మట్టి దందా

- ప్రైవేట్ కంపెనీలకు, వెంచర్లకు విచ్చలవిడిగా మట్టి తరలింపు
- రూ.లక్షలు గడిస్తున్న దళారులు, చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- కనుమరుగవుతున్న కొండలు, గుట్టలు





నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మునిదేవుని పల్లి గ్రామంలో మట్టి మాఫియా దందా జోరుగా కొనసా గుతున్నది. రెవెన్యూ అధికారుల అండదండలతో మట్టి అక్రమ రవాణాకు అడ్డూ, అదుపు లేకుండాపోయింది. ముని దేవుని పల్లి గ్రామానికి ఆనుకుని సహజ సిద్ధంగా భారీ ఎత్తైన కొండలు, గుట్టలు ఉన్నాయి. తేర్పోల్ గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 300 ప్రభుత్వ భూమిలో నుంచి, గొల్ల పల్లి గ్రామ శివారులోని మట్టిని మల్లేపల్లి శివారులో ఉన్న పరిశ్రమలకు, మునిదేవుని పల్లిలో గ్రామ రోడ్డుకు ఇరువై పులా ఏర్పాటు చేస్తున్న ప్రైవేట్ వెంచర్లు విచ్చలవిడిగా ఏర్పా టు చేస్తున్నారు. పరిశ్రమలలోకి, వెంచర్లలో అంతర్గత రహ దారుల ఏర్పాటుకు అవసరమైన ఎర్ర మట్టిని రాత్రీ, పగలు తేడా లేకుండా ప్రభుత్వ అసైన్డ్ భూములలో నుంచి మట్టి అక్రమంగా నితరలిస్తూ.. రూ.లక్షలు సంపాదిస్తున్నారు. స్థా నికులెవరైనా అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికి ఫలితం లేకుండా పోతుంది. రాత్రి వేళల్లో మాత్రమే టిప్పర్ల మట్టిని తరలించే వారిపై స్థానిక అధికారులు పట్టించుకునే పరిస్థితి కన్పించడం లేదు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కాలుష్య నియంత్రణకై ఫార్మాకు నోటీసులు



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామిక వాడలో గల పరిశ్రమకు కాలుష్య నియంత్రణ మండలి బోర్డు వాయు నీటి కాలుష్యం విషయమమై నోటీ సులు జారీ చేసింది. సదరు పరిశ్రమ నీటి వాయు కాలు ష్యాలకు పాల్పడుతోందంటూ గతంలో స్థానికులు పిసిబికి ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలోనే పిసిబి తగిన చర్యలకు ఉక్రమించింది. సదురు పరిశ్రమకు జరిమానాలు విధిస్తూ, బ్యాంక్ గ్యారంటీలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టా ల్సింది గా కాలుష్య నియంత్రణ ఆదేశాలు జారీ చేసింది. కాగా మరో పరిశ్రమకు కూడా కాలుష్య సంబంధిత అంశం పై నోటీ సులు పిసిబి నుంచి వెలుపడ్డాయని స్థానికులు తెలిపారు.

కాలుష్య నివారణకుజాగ్రత్తలు తీసుకోవాలి

కాగా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడతోపాటు మండల పరిధిలోని పారిశ్రామిక వాడలో గల పరిశ్రమలు వాయు, నీటి కాలుష్యం జరగకుండా ప్రజారోగ్యానికి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిన్నారం మండల పారిశ్రామిక వాడల ప్రజానీకం పారిశ్రామిక యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. విచ్చలవిడిగా కాలుష్యపు చర్యలకు పాల్పడే పరిశ్రమలపై పిసిబికి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేయడమే కాకుండా వేగంగా సమస్యల పరిష్కారానికి ఆయా పారిశ్రామిక వాడలపరంగా సమన్వయంతో స్పందిస్తూ గుట్టు చప్పుడు కాకుండా కాలుష్యపు చర్యలకు పాల్పడే పరిశ్రమలకు ముకుతాడు వేయాల్సిం దేనని గడ్డపోతారం పారిశ్రామి వాడుకు చెందిన నారబో యిన శ్రీనివాస్, బాలయ్య ,సత్యనారాయణ డిమాండ్ చేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-కోహిర్

స్థానిక బాలికల పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో దిగ్వాల్, కవేలి, కోహిర్ ప్రభుత్వ, టెర్మిస్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలో విజేతలైన వారికి మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హసీబ్ ఉద్దీన్ వికార్, ఇలియాస్, హమీద్దిన్ సాయిద్, హాజ్రా బేగం, డిలీషాద్ బేగం, జర్నప్ప, భానుశ్రీ, డాక్టర్ వసంత రాజు పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో తెలుగు మీడియం నుంచి నరేష్, ఊర్దు మీడియం నుంచి మస్రత్ బేగంలు, ద్వితీయ స్థానంలో షాయిస్తా బేగం నిలిచారు. ఇంగ్లీష్ మీడియం నుండి టెర్మిస్ కోహిర్ బాలికలు పి. మహేశ్వరి ప్రాథమ స్థానంలో, పి. దివ్యకృప ద్వితీయ స్థానంలో, రంషా తబస్సుమ్ తృతీయ స్థానంలో నిలిచారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్వి నాయకులు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేటలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను ఆదివారం బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇంచార్జి పడాల సతీస్ తన బృందంతో సందర్శించారు. ఈ సందర్భంగా వారు హాస్టల్ పరిసరాలు పరిశీలించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత దయనీయ పరిస్థితిలో గురుకులాలు కనిపిస్తున్నాయన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 1003 గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సి ఉండగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడు తుందన్నారు. ఒక సంవత్సరం గడవాక ముందే 49 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి, హెూమ్ మినిస్టర్ మంత్రి పదవులను భర్తీ చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాజ్ పాటిల్, కౌన్సిలర్లు సాతాని శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేశం, బీఆర్ఎస్వి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, బీఆర్ఎస్వి సంగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు శ్రీహరి, నాయకులు క్రాంతి, వేంకట్, పాండు నాయక్, రోషన్, నిఖిల్, అక్షయ్, నజీర్, రాము, చిన్న, సందీప్, అఖిల్, జైయెందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం











నవతెలంగాణ-జోగిపేట

ప్రజాపాలన దినోత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు అందోల్ మండల విద్యాధికారి బండి కృష్ణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థుల కు వ్యాసరచన పోటీలను, అందోలు మండల కేంద్రంలోని జోగిపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 52మంది విద్యార్థులకు పునరుద్ధరించే ఇందనవనరుల వినియోగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్ ప్రధానం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, శ్రీలేఖ, మాయ చారి, జనార్ధన్ గౌడ్, సి అర్ పి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు పునరుద్ధరించే ఇంధన వనరుల ఉపయోగం అనే అంశంపై ఎంఈఓ కుమారస్వామి పర్యవేక్షణలో ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన 9, 10 తరగతులకు చెందిన భాను ప్రకాష్, కిరణ్ కుమార్ , శిరీషలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని జిన్నారం మండల విద్యాధికారి కుమారస్వామి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను, కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ఎంఈఓ కుమారస్వామి అభినందించా రు.. ఈ కార్యక్రమంలో స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ వెంకటయ్య, జెడ్పీహెచ్ఎస్ ఫిజికల్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, వేణు, సిఆర్పి అన్నారపు భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని దేవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో ముగ్గురు విజేతలకు మండల విద్యాధికారి గోవింద్ రెడ్డి బహుమతులను బహుకరించారు ఆదివారం ప్రభుత్వ ఆదేశాను సారంగా ప్రజా పాలన విజయోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీలలో నిర్వహించారు పునరుద్ధరించే ఇంధన వినియోగంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు విజ్ఞప్తించిన విద్యార్థిని విద్యార్థులు 40 మంది పాల్గొన్నారు ముగ్గురు మాత్రమే విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దేవునూర్ జెడ్పీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దేవి సింగ్, సి ఆర్ పి గోపి సింగ్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-న్యాల్ కల్

మిర్జాపూర్ (బి) జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానంలో వినాయక్ రెడ్డి, రెండో స్థానంలో గణేష్, మూడో స్థానంలో శృతిలు నిలిచారు. విజేతలకు అధికారులు, ఉపాధ్యాయులు ప్రశంసించి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మారుతీ రాథోడ్, హెచ్ఎం రాజ్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, భాస్కర్, లక్ష్మి, సిఆర్పి రవి విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఎంఈఓ బసవరాజ్ అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖానుసారం జహీరాబాద్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ శాంతినగర్‌లో ఆదివా రం "పునరుత్పాదక ఇంధన వనరు" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన ఉపాధ్యాయులు కె.శివరాజ్ , ఉపాధ్యా యులు చంద్రశేఖర్, బీరయ్య, ఇర్ఫాన్, నసీం సార్ కరణ్, ప్రత్యేక ఆహ్వానితులుగా జడ్.పి.హెచ్.ఎస్ శేకపూర్ ప్రధానో పాధ్యాయులు బాలగోపాల్, మాజీ రెగోడ్ మండల విద్యాధికారి అశోక్ లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బహు మతులను ప్రధానం చేశారు.

సింహ గర్జనకు భారీగా తరలిన మాలలు





నవతెలంగాణ-హత్నూర

మాలల సింహ గర్జన సభకు హత్నూర మండలం కాసాల, దేవులపల్లి, దౌలపూర్, వడ్డేపల్లి, తదితర గ్రామాల నుంచి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా మాల సంఘాల నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన సింహ గర్జన లో మాలలకు జరుగుతున్న అన్యాయాలను ఎండ కట్టడానికి ఐక్యమత్యంతో బయలుదేరడం జరిగిందన్నారు. మాలలపై జరుగుతున్న కుట్రలు, కుతంత్రాలను ఎక్కడికక్కడ కట్టడి చేసేందుకు మాల జాతి ఐక్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నాగులపల్లి, రమేష్, లక్ష్మణ్ సాగర్ శాంత కుమార్, రాజీవ్ గాంధీ, మల్లేశం, కిష్టయ్య లక్ష్మయ్య దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చౌటకూర్

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహగర్జనకు చౌటకూర్ మండల కేంద్రతో పాటు వివిధ గ్రామాల నుంచి ఆదివారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జైమాల జై జై మాల అంటు నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా మాల మహానాడు జిల్లా జాయింట్ సెక్రెటరీ బేగరి యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ముప్పై లక్షలు ఉన్న మాలల జనాభాను కొందరు తక్కువ చేసి మాట్లాడటం సరికాదని, తమ జాతి ఆత్మగౌరవాన్ని ఈ సభ ద్వారా తెలియ జేయడానికి వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, మత్తయ్య, సాయిలు, యువ నాయకులు కరుణాకర్, నరేష్, ప్రేమ్ కుమార్, వినోద్, ఏలియా, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా బ్రాహ్మణ సంఘం వనభోజనాలు



నవతెలంగాణ-రామచంద్రాపురం:

రామచంద్రాపురం మండలం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అన్నాజీ ఆధ్వర్యంలో బీరంగూడ గుట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అఖిలభారత బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు శశిరేఖ కులకర్ణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రాహ్మణ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. బ్రాహ్మణులు ఐక్యతగా ఉండి ఒకరినొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని కోరారు. అందరం ఐక్యంగా ఉన్నప్పుడే మన హక్కులను సాధించగలుగుతామన్నారు. అదేవిధంగా ప్రభుత్వాలు బ్రాహ్మణ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శేషాద్రి కుమార్, ప్రధాన కార్యదర్శి శేఖర్ శర్మ కోశాధికారి మూర్తి, సహ అధ్యక్షులు రాజేశ్వరి శర్మ, సంయుక్త కార్యదర్శి వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు ఫణి శర్మ, అనిల్ శర్మ, చంద్రబాబు, మాజీ గౌరవ అధ్యక్షులు వెంకట రమణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు.

శాంతినగర్, శ్రీనగర్ కాలనీల నూతన కమిటి ఎన్నిక

- వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కొండకల్ అంజిరెడ్డి
- ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు
- కుమార్ యాదవ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా శాంతినగర్‌కు చెందిన కొండకల్ అంజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో జరిగిన సమావేశంలో దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీల పెద్దల సమక్షంలో అంజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌లు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ పెద్దలు కాలనీవాసులు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా శాంతినగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అందరితో కలిసి కాలనీల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు రాజిరెడ్డి, బెజిగం శ్రీనివాస్ గుప్తా, విజయ్, అడ్వకేట్స్ నరసింహ, వినోద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నాయకులు దశరథ్ రెడ్డి, పోచారం కిష్టయ్య పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

- పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణములోని శాంతినగర్‌లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం, అన్నప్రసాద వితరణ కావించారు. ఈ కార్యక్రమాలలో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాల ధరించిన ద్వారా భక్తి భావంతో పాటు క్రమశిక్షణతో కూడిన జీవితం అలవాటు పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గురు స్వాములు నర్రా బిక్షపతి, సంజీవరెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

సోమవారం | 02 డిసెంబర్ 2024 | www.navatelangana.com

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిశ్విత

- తూప్రాన్ గీతా అక్షర స్కూల్ విద్యార్థినిలు



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ పట్టణంలోని గీతా అక్షర స్కూల్ విద్యార్థినిలు ఎం.నిశ్విత జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నట్లు ప్రిన్సిపల్ అంబిక ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యర్థాలతో కళాకృతులు అనే అంశంపై ఎం.నిశ్విత ఆలోచనాత్మక ప్రదర్శనకు జిల్లా ప్రథమ స్థాయి బహుమతి గెలుపొందడంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలుపుతూ ప్రశంసించారు. అదే పాఠశాలకు చెందిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఎండి.అన్వరి ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్నట్లు తెలిపారు.మెదక్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ,ద్వితీయ స్థానాలు గెలుచుకున్న ఎం.నిశ్విత, ఎండి.అన్వరి లను పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి .ఉష, వైస్ ప్రిన్సిపల్ ఉదయశ్రీ తో పాటు ఉపాధ్యాయుని లు లక్ష్మీదుర్గ, తదితరులు అభినందించారు.

పునరుత్పాదక శక్తి వనరులు ఉపయోగించాలి

- మండల విద్యాధికారి నీరజ



నవతెలంగాణ- చేగుంట

ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేగుంట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఆదివారం మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన అక్షయ, శ్రీ నిజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడియారం, వైష్ణవి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల చేగుంట విద్యార్థులకు బహుమతులు మండల విద్యాధికారి నీరజ అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ భవిష్యత్తులో పునరుత్పాదక శక్తి వనరులు ఉపయోగించాలని, అప్పుడే మనం కాలుష్యం కాకుండా వాతావరణాన్ని కాపాడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ ప్రధాన ఉపాధ్యాయులు లతాంబర్ రావు, చల్లా లక్ష్మణ్, రమేష్, పద్మ, వివేక్, మహేష్, వివిధ పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించడం కోసమే వ్యాసరచన పోటీలు

- జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్

నవతెలంగాణ-హవేలి ఘనపూర్

విద్యార్థుల ప్రతిభను గుర్తించడం కోసమే వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ ఆధ్వర్యంలో పునఃరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ఉత్సవాన్ని ప్రారంభించి పాఠశాలలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన, సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందని మహిళలకు ప్రత్యేకంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, పేదవారి ఇంటికి 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు ఉచితంగా సరఫరా పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు.మండల విద్యార్థులకు నిర్వహించిన ఎస్సే రైటింగ్ పోటీలలో నవ్య శ్రీ ఎం జె పి బాలికల హవేలి ఘనపూర్ మొదటి బహుమతి, సాయిచరణ్‌కి రెండో బహుమతి ఎం జె పి బాలుర హవెలిఘనపూర్,మూడో బహుమతి శ్రావణి ఉన్నత పాఠశాల బూరుగుపల్లిలు గెలుపొందారు. వీరికి మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్ బహుమతులు అందజేశారు.అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి సృజన, ఏటీపీ నాగరాజు, బుర్ర సంతోష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన మాజీ సర్పంచి

- తాజా మాజీ సర్పంచి రాజిరెడ్డి



నవతెలంగాణ-మెదక్ డెస్క్

మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచి రాజిరెడ్డి లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సహకారంతో గుండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేపల్లె ఎగొండ రూ.39 వేలు చింతల సత్యనారాయణ రూ. 43,500లు, బొడ్డు అశోక్ రూ.18 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పేదల పట్ల ఒక వరంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, ప్రవీణ్, చింతల రవి, కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కౌన్సిలర్

- 2వ వార్డు కౌన్సిలర్ మామిడి వెంకటేష్



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ మున్సిపాలిటీ చెందిన 2వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును 2వ వార్డ్ కౌన్సిలర్ మామిడి వెంకటేశ్ ఆదివారం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పట్ల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ,అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్, మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుల సహకారంతో సామాన్య ప్రజలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎక్కల్ దేవ్ వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ 2వ వార్డు అధ్యక్షులు గుర్రం ఆంజనేయులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

బాధితునికి ఎల్‌ఓసి అందజేసిన వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

ఆరోగ్యపరంగా ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి ప్రభుత్వం నుంచి ఇచ్చే ఎల్ వో సి ఎంతో అండగా ఉంటుందని అత్యవసర చికిత్స కోసం సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు పురం రవి ముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం వెంకటాపురం అగ్రహారం గ్రామానికి చెందిన సంధ్య భర్త కృష్ణ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు మాజీ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి చొరవతో అత్యవసరంగా ఆపరేషన్ ఖర్చుల కోసం రెండు లక్షల. రూపాయల ఎల్ ఓ సి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ గౌడ్, మాచిరెడ్డి కృష్ణారెడ్డి, బొంది వెంకట్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పురం గిరిధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో ఆదివారం విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. "తరగని శక్తి వనరులు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాస రచన పోటీలను ఏం.ఈ.ఓ తో పాటు స్థానిక ఎంపిడిఓ ఆనంద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, వసతి గృహం వార్డెన్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-టేక్మాల్

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని మాధవానంద స్వామి అన్నారు. ఆదివారం టేక్మాల్ గ్రామంలోని కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మాధవనందా స్వామీ ఆధ్వర్యంలో లక్ష బిల్వర్చన, పుష్పార్చన, కోటి పారాయణం, పల్లకి సేవ నిర్వహించారు. ఈ పూజల్లో రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, ఉమ్మడి మెదక్ జిల్లా. జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు స్వాములు పాల్గోన్నారు

నాణ్యతను పాటిస్తూ విద్యార్థులకు ఆహారాన్ని అందించాలి

- తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

శుభ్రతను నాణ్యతను పాటిస్తూ విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని తూప్రాన్ ఆర్డిఓ జయ చంద్రా రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆర్డిఓ జయ చంద్రారెడ్డి తూప్రాన్, కూచారం గ్రామం, మనోహరాబాద్ మండలం లోని కేజీబీవీ పాఠశాలల్లో ప్రజా పాలన దినోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న వ్యాస రచన పోటీలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పునరుత్పాదక ఇంధన వనరుల అంశంపై విద్యార్థులతో చర్చలో పాల్గొన్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలోని వంట గదిని పర్యవేక్షించి, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. వండిన ఆహారం రుచి చూసి, కూరలో కారం ఎక్కువ అయిందని, ఇలా విద్యార్థులకు వడ్డిస్తే , పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుభ్రతను, నాణ్యతను పాటిస్తూ, ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలను తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేహెచ్‌బివి స్పెషల్ ఆఫీసర్ గౌతమి, కేజీబీవీ ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలపై వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పునరుత్పాదక శక్తి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించామని కేజీబీవీ పాఠశాల స్పెషల్ అధికారి కౌసర్ ఫాతిమా తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల నిర్వాహనకు మండల విద్యాధికారి యాదగిరి, రాములు, విజయభాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. ప్రథమ ద్వితీయ బహుమతులను ప్రధాన చేయడం జరిగిందని కేజీబీవీ పాఠశాల ఎస్ఓ కౌసర్ ఫాతిమా తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

మాలల సింహగర్జనకు తరలిన తూప్రాన్ నాయకులు



నవతెలంగాణ-మెదక్ డెస్క్

మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న మాలల సింహగర్జన సభకు తూప్రాన్‌కు చెందిన మాలలు ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా తూప్రాన్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి,నినాదాలు చేస్తూ హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహగర్జనకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో 2వ,3వ వార్డు కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, బైరం సత్యలింగం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నర్సింగరావు, సామల అశోక్, కోరబోయిన ప్రవీణ్ కుమార్, చిట్టిమిల్ల అనిల్, పర్స ప్రభాకర్, యాదగిరి, ప్రసాద్, గుర్రం ఆంజనేయులు, దొంతి రాజు, ఆంజనేయులు, సాయి, సందీప్, పాల్గొన్నారు.

20 మంది నూతన కానిస్టేబుల్‌లకు పోస్టింగ్

- తూప్రాన్ సీఐ రంగకృష్ణ



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగకృష్ణను నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. సర్కిల్ పరిధిలోని మనోహరాబాద్, తూప్రాన్, వెల్దుర్తి,శివ్వంపేట పోలీస్ స్టేషన్లకు 20 మంది నూతన కానిస్టేబుల్ లను ఎంపిక చేసినట్లు తూప్రాన్ సిఐ రంగకృష్ణ తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోని తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు ముచ్చర్ల మహేష్ గౌడ్, కమ్మరి విశ్వతేజ,చింతల మీనా, ఆలకుంట భవాని,నాయికిని సాయికుమార్,చాకలి అశోక్,పంబాల సంగీత, మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌కు సూల నాగరాజు,కోలా సునీత,నాగారం దీపిక,మహమ్మద్ అజర్,జెగ్గ మధుగౌడ్, శివ్వంపేట పోలీస్ స్టేషన్‌కు సిద్ధనూరి హరీష్, సంఘం మహిపాల్, పాల్య సుధాకర్ నాయక్, పడమటి యాదయ్య,సముద్రాల ఉషలను నియమించారు. వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు యేమ శృతి, మంగలి అనురాధ, కుమ్మరి బాలరాజు,ఈర్నాల సత్యనారాయణ,కృష్ణపల్లి సాయి యశ్వంత్, షేక్ సలావుద్దీన్ లకు నూతన కానిస్టేబుల్ లుగా నియమించారని పోస్టింగ్ ఆదేశాలు వచ్చాయని సిఐ రంగకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రంగకృష్ణ నూతనంగా ఎంపికైన 20 మంది కానిస్టేబుల్‌లకు పోలీస్ స్టేషన్ లలో నిర్వహించే పలు విధి విధానాలపై అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో సక్రమంగా విధులు నిర్వహిస్తూ మంచి పేరు పొందాలని సూచించారు.అనంతరం నూతనంగా విధుల్లో చేరుతున్న కానిస్టేబుల్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ శివానందం,మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్,వెల్దుర్తి ఎస్ఐ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-నిజాంపేట

ప్రజా పాలనలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్సి హాస్టల్‌లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలనలో భాగంగా ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించామన్నారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు గుడ్ షెపర్డ్, శ్రీ శంకర హై స్కూల్ నుంచి విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ , ప్రైవేట్ స్కూల్ హెడ్మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జూన్‌లో కలపాలి

- సునీత రెడ్డి నిర్మిస్తానన్న మినీ స్టేడియం ఎక్కడ
- బిజెపి నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సాపూర్‌లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలుపుతామని ఇచ్చిన మాట ఏమైందని బిజెపి నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, నాయకులు రమేష్ గౌడ్, రాజేందర్‌లు అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ ఏర్పడిన తర్వాత నర్సాపూర్‌లో ఉన్న కార్యాలయాలు ఇక్కడ నుంచి తరలించబడ్డాయి తప్ప కొత్త కార్యాలయాలు ఏమీ రాలేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూల్చివేసిన తహశీల్దార్ కార్యాలయ నిర్మాణం ఏమైందని ప్రశ్నించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అప్పట్లో మంత్రిగా ఉన్న సమయంలో మినీ స్టేడియం నిర్మిస్తామని పలుమార్లు ఇచ్చిన హామీ ఏమైందన్నారు. నర్సాపూర్‌లో ఇస్తామన్న 5 వందల డబుల్‌బెడ్ రూంలు ఎవరికి ఇచ్చారని వారు ప్రశ్నించారు. గత 25 సంవత్సరాల నుంచి నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడ అని అన్నారు. నర్సాపూర్‌లో సబ్ కోర్టుకు, కోర్టుకు శాశ్వత భవన సముదాయం లేదన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి అంతంత మాత్రమే జరుగుతుందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు

ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

- బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ వర్గానికి మేలు జరగలేదు
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
- నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ లేనిపోని దుష్ప్రచారం చేస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఏ ఒక్క వర్గానికి మెలు చేయలేదన్నారు. రాజకీయ లబ్ది కోసమే బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫుడ్ పాయిజన్ పేరట బదలం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా చూస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలే బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు మల్లేష్ యాదవ్, ఆంజనేయులు గౌడ్, రిజ్వాన్, లక్ష్మణ్ గౌడ్, రషీద్ తదితరులు ఉన్నారు.

ఆసిఫాను అభినందించిన గీతా హైస్కూల్ యాజమాన్యం

- జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ బహుమతి గెలుపొందిన ఆసిఫా ఫాతిమా



నవతెలంగాణ-మెదక్ డెస్క్

మెదక్ జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో భాగంగా తూప్రాన్ గీతా విద్యార్థిని అఫీఫా ఫాతిమా (ఎనిమిదవ తరగతి) ప్రథమ బహుమతి గీతా హైస్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రేమ్ రాజ్ విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫా ఫాతిమా గణితం విభాగంలో స్వరూప త్రిభుజాలతో ఎత్తులు కొలవడం అనే అంశంలో అద్భుత ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రేమ్ రాజ్ ఉపాధ్యాయులు రాజేశ్వర్, శ్రవణ్, మహేష్, విద్యార్థిని తండ్రి నదీమొద్దీన్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విజయోత్సవాలకు ముస్తాబైన మున్సిపల్ కార్యాలయం



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవ ఉత్సవాలకు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో లైటింగ్‌తో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయాన్ని ప్రజా పాలన విజయోత్సవ ఉత్సవాలకు సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ ఒకటి నుంచి 9 వరకు ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రతిరోజు సాంస్కృతిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రజాపాలన విజయోత్సవ మున్సిపాలిటీ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరై విజ యవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి కోరారు.

వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో నాగ్సన్ పల్లి విద్యార్థులు



నవతెలంగాణ -పాపన్నపేట

ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆదివారం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించగా నాగ్సన్ పల్లి విద్యార్థి పి వందన ప్రథమ స్థానం, చీకోడ్ లింగాయపల్లి విద్యార్థి యు సునీల్ ద్వితీయ స్థానం సాధించినట్లు మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పాపన్నపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్ లు వెల్లడించారు.

శ్రీ చైతన్య పాఠశాలలో సాంఘిక శాస్త్ర వారోత్సవాలు



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సాంఘిక శాస్త్ర వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు సంబంధించిన విశేషాలను, ప్రత్యేక వంటలు, వస్త్రధారణ, క్విజ్ పోటీలు,చిత్రలేఖనం, వార్తాపత్రికలు తయారు చేయడం వంటి అంశాలపై పోటీలు నిర్వహించారు. సాంఘిక శాస్త్ర వారోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రామకృష్ణారావు, డీన్ అశోక్,ఐకాన్ ఇంచార్జ్ రాజేష్, ప్రైమరీ ఇన్చార్జి కళావతి, ఉపాధ్యయులు ప్రసాద్,శ్రీధర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనకు బయలుదేరిన తరలిన మాలలు



నవతెలంగాణ-నిజాంపేట

హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు మండలం నుంచి మాల మహానాడు నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాదులోని పరేడు గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనకు బయలుదేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలన్నారు. మాలలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు టంకరి లక్ష్మణ్ మాల మహానాడు మండల గౌరవాధ్యక్షులు బత్తుల రాజయ్య, ఉపాధ్యక్షులు బత్తుల జగన్, మాల మహానాడు మండల కార్యదర్శి బ్యాగరీ చంద్రం, నార్లాపూర్ గ్రామ అధ్యక్షులు గాలం స్వామి, బండారి సిద్ధ రాములు, మిర్దొడ్డి నరసింహులు, టంకరి ప్రశాంత్, గుడ్ల మహేష్, గుడ్ల రంజిత్, గాలం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆటల్లో రాణించాలి

- అక్కన్నపేట ఎంఈఓ రంగా



నవతెలంగాణ-అక్కన్నపేట

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో చురుకుగా ఉండాలని మండల విద్యాధికారి గుగులోతు రంగా నాయక్ అన్నారు. శుక్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి వాలీబాల్, కోకో, కబడ్డీ వంటి ఆటలను ఆడారు. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎంతో ఖర్చు చేస్తుందని, విద్యార్థులు దాన్ని వాడుకొని సమాజంలో మంచి విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సంధ్యారాణి, ఎస్ఎంసీ కార్యదర్శి జంగపల్లి వెంకట నరసయ్య, కేజీబీవీఎస్ఓ సరిత, పీఈటీలు ఓం ప్రకాష్, శ్రీరామ్, లింగేశ్వరి, సౌజన్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-తొగుట

ప్రజాపాలన, ప్రజవిజయోత్సవాల సందర్భముగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని ఉపాధ్యాయులు తెలిపారు. ఆదివారం మండలంలోని ఎల్లారెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తివనరులు అనే అంశంపైనా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి జి. అక్షయ్ కుమార్, రెండో బహుమతి కె. అశ్విత, మూడో బహుమతి ఎస్. నీక్షిత గెలుపొందారు. వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమ ములో మండల విద్యాదికారి వడ్లకొండ నర్సయ్య, ఉపాధ్యాయులు రవికిరణ్, విజయ భాస్కర్, వేంక టేష్, సుధాకర్, ఆంజనేయులు, సత్యనారాయణ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బెక్కల్‌లో ట్రాక్టర్ బ్యాటరీల చోరీ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండు ట్రాక్టర్ బ్యాటరీలను చోరీ చేశారు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అప్పిసు మహేష్, రావుల శ్రీనివాస్‌లకు చెందిన ట్రాక్టర్ బ్యాటరీలను చోరీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

కవి సుధాకర్‌కు జ్ఞాన నంది ఆదర్శ ఉపాధ్యాయ అవార్డు



నవతెలంగాణ-సిద్దిపేట

త్యాగరాయ గానసభలో ఆదివారం ఆర్ట్ ఆఫ్ లర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థ వారు ఏర్పాటు చేసిన జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యులను ఎన్నిక చేసిన వారిలో సిద్దిపేటకు చెందిన డా.బి.సుధాకర్ కి జ్ఞాన నంది ఆదర్శ ఉపాధ్యాయ అవార్డుతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథిగా ఘంటశాల ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షులు డా.వంశీరావు, సెన్సార్ బోర్డు మెంబరు డా.పి లక్ష్మి చేతుల మీదుగా సంస్థ అధ్యక్షులు రామారావు సన్మానించినట్లు తెలిపారు. సిద్దిపేట కవులు చంద్రయ్య, ఉండ్రాల రాజేశం, లక్ష్మయ్య, దుర్గయ్య రాజమౌళి, శ్రీనివాస్, బస్వరాజు, పరుషరాములు, మిత్ర బృందం వర్షం హర్షం వ్యక్తం చేశారు.

మండల కమిటీ ఎన్నికను విజయవంతం చేయండి

- మండల ఇంచార్జి కొలిమి మల్లేశం



నవతెలంగాణ-తొగుట

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నికను విజయవంతం చేయలని మండల ఇంచార్జి కొలిమి మల్లేశం పిలుపు నిచ్చారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాలతో నూతన కమిటీలను వేయడంలో భాగంగా కన్గల్ గ్రామంలో సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పెర్క పరశురాములు పాల్గొన్నారన్నారు. త్వరలో మండల కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మండలంలో అన్ని గ్రామాల మాదిగ, మాదిగ ఉపకులాల పెద్దలు, యువత, ప్రజలు తరలివచ్చి మండల కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దాకాని యాదగిరి, నాయకులు కనకయ్య, కాన్గల్ కుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న విగ్రహావిష్కరణను విజయవంతం చేద్దాం..

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలయ్య



నవతెలంగాణ-అక్కన్నపేట

మాజీ శాసనసభ్యులు బొమ్మ వెంకటేశ్వర్లు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న సాయంత్రం 3 గంటలకు హుస్నాబాద్ పట్టణంలోని నాగారం చౌరస్తా వద్ద బొమ్మ వెంకన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతారని తెలియజేశారు. కావున కాంగ్రెస్ నాయకులు ఆయన అభిమానులు, ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు.

జిల్లా స్థాయిలో గణపురం విద్యార్థినికి బహుమతి



నవతెలంగాణ-తొగుట

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గణపురం పాఠశాల విద్యార్థిని గొట్టం ఇందుకి ద్వితీయ బహుమతి సాధించారని ప్రధానోపాధ్యాయురాలు కే.అంజలి తెలిపారు. ఆదివారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం గత మూడు రోజులుగా సిద్దిపేటలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీల్లో గణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గొట్టం ఇందు తృణ ధాన్యాల ప్రాధాన్యాలపై అద్భుతంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసింది. జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి సదించిన సందర్భంగా ఎమ్మెల్సీ, డిఈవో చేతుల మీదుగా బహుమతి అందుకుందని తెలి పారు. విద్యార్థిని ఇందును ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఎన్. లక్ష్మయ్య, జి. నవీన్ కుమార్, కే. శేఖర్, శివకుమార్, రాధా కిషన్, సుజా త, విష్ణురామ్‌లు అభినందించారు.

కేసీఆర్ సినిమా నటి, నటులను కలసిన నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

కేసీఆర్ సినిమా నటి, నటులతో కలసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాగి ప్రశాంత్ రావు అధ్వర్యంలో చేప్యాల రాజేశ్వర్ రావు (రాజు రావు) చిత్రాని ఆదివారం హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు సంధ్య 35 ఎంఎంలో తిలకించారు. ఈ చిత్రాన్ని తిలకించిన వారిలో మామిడి సురేష్ , ఎక్కలదేవి కానకరాజు, కొట్టోజూ శ్రీకాంత్, కట్టు కళయాన్ సంజయ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా సినిమా హీరో రాకేష్ , సుజాత, లోహిత్ సహా నటి నటులు మాట్లాడుతూ సినిమా తిలకించి విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సినిమా ఆదరించాలని హీరో ప్రశాంత్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశంలో అగ్రగామి నిలిపి ఘనత అయనకే దక్కిందన్నారు.

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

-5 వ్యక్తులు అరెస్ట్, రూ.28 వేల నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

పేకాట జూదం లాంటి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు అన్నారు. ఆదివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రిమ్మనగూడలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని రైడ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేటటాస్క్ ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ మండల పరిధిలోని రిమ్మనగూడ నల్ల రాము ఇంటిలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం వచ్చిందన్నారు. గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేయగా, ఐదుగురుని అదుపులోకి తీసుకున్నారన్నారు. వారి వద్ద నుంచి రూ. 28వేల 700 నగదు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారన్నారు. పేకాట ఆడినవారిలో గ్రామానికి చెందిన నల్ల రాము, నల్ల బాపూరావు, బాచిని కృష్ణ, ఆబ్బెందా బీరప్ప, నల్ల శ్రీనివాస్, ఉన్నారని పేర్కొన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఫామ్ హౌస్‌ల్లో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం ఆడడం చట్ట వ్యతిరేకమన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

గుత్తేదారు పనులకు పంచాయతీ ట్రాక్టర్..!

- గుగ్గీల్ల పంచాయతీ కార్యదర్శి తీరుపై బీఆర్ఎస్ అసహనం
- దుర్వినియోగానికి పాల్పడుతున్న కార్యదర్శిపై చర్యలకు డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరుపై గ్రామ బీఆర్ఎస్ నాయకులు అస హనం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇంటింటా, వీదు ల్లోచెత్త సేకరణకు వినియోగించాల్సిన పంచాయతీ ట్రాక్టరును కార్యదర్శి ప్రభుత్వ సెలవు రోజున సీసీ రోడ్ల గుత్తేదారు మట్టి తరలింపునకు కేటాయించడంపై స్థానిక బీఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. కార్యదర్శి పంచాయతీ ట్రాక్టరును గుత్తేదారు స్వంత ప్రయోజనాలకు కేటాయించి పంచాయతీ నిధులను వృథా చేస్తున్నాడని, సంబంధిత అధికారు లు విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే అందోళన చేపడుతామని బీఆర్ఎస్ నాయకులు అధికారులను హెచ్చరించారు.

ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ తొలగింపు

సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం దృష్ట్యా సిబ్బందితో వీదులను శుభ్రపర్చి చెత్తను తొలగించడానికి పంచాయతీ ట్రాక్టర్ కేటాయించాను. పంచాయతీ ట్రాక్టరులో గుత్తేదారు కూలీలతో మట్టి తరలిస్తున్నాడని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ట్రాక్ట రును తిరిగి పంచాయతీ కార్యాలయానికి తరలించాను.

కొంపల్లి వంశీధర్, పంచాయతీ కార్యదర్శి, గుగ్గీల్ల.

నేడు ఉచిత ఆస్తమా నిరోధక యోగా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేట

వ్యాస మహర్షి యోగా సొసైటీ, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, వెంకటేశ్వర దేవాలయంల ఆధ్వర్యంలో డిసెంబర్ 2న సిద్దిపేట మోహింపురాలోని శ్రీనివాస ధ్యాన మందిరంలో ఉచిత ఆస్తమా నిరోధక యోగా శిబిరం ప్రారంభమవుతుందని వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మెన్ అమరేష్ విష్ణు, ఈవో విశ్వనాథ శర్మ, బీఎస్‌టీ జిల్లా అధ్యక్షులు తోట అశోక్, వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ఆస్తమా వ్యాధిని ఎదుర్కోవడానికి అవసరమైన ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం తదితర అంశాలపై ప్రముఖ యోగా శిక్షకులు తోట సతీష్, సంధ్యలు యోగ తరగతులను నిర్వహిస్తారని తెలిపారు. చలికాలం ప్రవేశించిన నేపథ్యంలో శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా, మైగ్రేన్ మొదలగు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. సన్ రైస్ ఆసుపత్రి చాతి వైద్య నిపుణులు డాక్టర్ నరేంద్ర కుమార్ పర్యవేక్షణలో ఈ శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. వ్యాధుల నుంచి విముక్తి కావడానికి నిర్వహిస్తున్న శిబిరాన్ని ఆరోగ్యాభిలాషులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 2 నుంచి 8 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు.

గాగీల్లపూర్‌లో వెంటాడుతున్న కొండ చిలువలు

- భయాందోళనలో ఎస్సీ కాలనీ వాసులు
- అధికారులు పట్టించుకోవడం లేదని మండిపాటు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ ఎస్సీ కాలనీ వాసులను కొండ చిలువలు వెంటాడుతున్నాయి. శనివారం రాత్రి, ఆదివారం కాలనీలో కొండ చిలువల సంచారాన్ని గమనించిన యువకులు, మహిళలు భయాందోళనకు గుర య్యారు. జనవాసాల్లో కొండ చిలువలు సంచరిస్తూ భయాందోళనకు గురిచేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకవడంలేదని మహిళలు మండిపడ్డారు. కొండ చిలువలు సంచారంపై ప్రత్యేకాధికారి సమ్మయ్య వివరణ కోరగా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.

ప్రమాదకరంగా పురాతన ఇండ్లు

ఎస్సీ కాలనీలో పురాతన ఇళ్లు ప్రమాదకరంగా మారాయి. పురాతన ఇండ్లు, చెట్ల మధ్య నుంచి విద్యార్థులు పాఠశాలకు వెళ్తుంటారని, పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక చొరవ చూపి పురాతన ఇళ్లను తొలగించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన పురాతన ఇండ్లపై పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ దృష్టికి తీసు కు వెళ్లగా నోటీసులు జారీ చేసి పై అధికారుల అదేశానుసారం తొలగింపు ప్రక్రియ చేపడుతామని తెలిపారు.

సీపీఐ(ఎం) మూడో మహాసభలకు తరలిన నాయకులు





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఆదివారం జరిగిన సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయడానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి ఆధ్వర్యంలో ఆర్అండ్ఆర్ కాలనీ వాసులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు కొరకు భూసేకరణ సందర్భంలోనే సీపీఐ(ఎం)గా నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం భూ సేకరణ చేయాలని నిర్వాసితులను అన్ని విధాల ఆదుకునే విధంగా ప్యాకేజీలు, పరిహారాలు సకాలంలో ఇవ్వాలన్నారు. నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మహాసభలో ఉద్యమ కార్యాచరణ రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికుల, కర్షకుల, పేద ప్రజల పక్షాన నిరంతరం కృషి చేస్తున్న పార్టీ జిల్లా మహాసభల్లో భాగస్వాములై మహాసభలను విజయవంతం చేయడానికి రావడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గజ్వేల్ పట్టణంలో జరిగిన సీపీఎం సిద్దిపేట జిల్లా మూడో మహాసభల సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభకు నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి సీఐటీయూ, సీపీఐ(ఎం) నాయకులు తరలి వెళ్లారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి వర్ధిల్లాలి.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. సీపీఐ(ఎం) అనుబంధ సంఘాల నాయకులు, హమాలీ, గ్రామ పంచాయతీ కార్మికులు, ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు హాజరైనారు.

తెలంగాణ తొలి అమరుడు కిష్టయ్యకు నివాళులు









నవతెలంగాణ-సిద్దిపేట

మలిదశ ఉద్యమకారుడు, తొలి అమరుడు పోలీసు కిష్టన్న వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తూ, డిసెంబర్ 1ని తెలంగాణ రాష్ట్ర సాధన అమరుల స్మృతి దినంగా ప్రకటించాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీస్ కిష్టన్న వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం చిన్నకోడూరు మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముదిరాజులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు బంధు మాజీ డైరెక్టర్ మేడికాయల వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలతో కలసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా ఉద్యమం ఎక్కడ కూడా సన్నగిల్లకూడదని, రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమకారులు పోరాటం చేయాలనే ఉద్దేశంతో తన ప్రాణాలను అర్పించి, ఉద్యమాన్ని ఉధృతం చేసిన మహనీయుడు పోలీస్ కిష్టన్న అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్యాల బాలయ్య, జంగిటి ఆనందం, కొత్త బాల్ రాజు, ఉప్పరబోయిన శంకర్, ఇట్టమేన శ్రీశైలం, కుందేల దశరథం, ఇట్టమేన బాబు, చంద్రం, లింగం, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సిద్దిపేటపట్టణంలో..పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలో ముదిరాజ్ సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల ముదిరాజ్ నాయకుల అధ్వర్యంలో కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య చిత్రపటానికి మండల ముదిరాజ్ నాయకులు పూలమాల వేసి నివాలర్పించారు. నాయకులు రావుల మొండయ్య, కొరివి తిరుపతి, రావుల కనుకయ్య, రాజు, ప్రశాంత్, అర్జున్, సంతోష్ హాజరయ్యారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో అనంతరం కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ ఎన్‌సీ రాజమౌళి, నాయకులు కొట్టాల యాదగిరి, గుంటూకు రాజు మర్కంటి కనకయ్య, గుంటుకు శ్రీను, కొట్టల శ్రీను, చింత శ్రీను, గుంటూ కు రవి, గడిల సంజయ్, తలారి వెంకట్, కౌన్సిలర్లు నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ఉద్యమకారుడు తొలి అమరుడు కీర్తి శేషులు కానిస్టేబుల్ పోలీస్ కిష్టయ్య ముదిరాజు 15వ వర్ధంతి వేడుకలు నంగునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. పాలమాకుల గ్రామం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్యకు నివాళులు అర్పించారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి సిద్దిపేటలో చేపట్టిన బైక్ ర్యాలీకి తరలి వెళ్లారు. ముదిరాజు సంఘం నాయకులు గూల్ల మల్లేశం, బొగ్గుల రాజు గుడిపల్లి చంద్రయ్య, శామంతుల కనకరాజు, సంపత్, సాయిలు, రాజ య్య, నర్సింలు, లక్ష్మయ్య వెంకట్ కుల సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాల పరిస్థితి అధ్వానం

- గురుకుల విద్యార్థుల కోసం కేసీఆర్ అహర్నిశలు కృషి
- మిట్టపల్లి గురుకులాని సందర్శిస్తున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు బృందం



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాలు అధ్వానంగా తయారయ్యాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు అన్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిద్దిపేటఅర్బన్ మండలం మిట్టపల్లి గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. ఈ మేరకు గురుకుల పాఠశాలలోని కిచెన్, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లాలోని గురుకుల పాఠశాలలు కేజీబీవీలు, సాంఘిక సంక్షేమ గురుకులాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 1023 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించారన్నారు. ఒక్కో విద్యార్థిపై సుమారు రూ.1.25లక్షలను ఖర్చు పెట్టారని గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుమారు రాష్ట్రవ్యాప్తంగా 48 మంది విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని విద్యార్థులకు సరిగా భోజనం అందడం లేదని, అదేవిధంగా తరగతులకు సరిపడా ఉపాధ్యాయులు కూడా లేరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి విద్యావ్యవస్థను పటిష్ఠం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

చిన్ననాటి జ్ఞాపకాల ఊట 'బాలలార శతకం'

- గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కేడం లింగమూర్తి



నవతెలంగాణ-సిద్దిపేట

చిన్ననాటి ముచ్చట్ల యాదితో ప్రతి ఒక్కరూ బాల్యదశలో ఆడిపాడిన సంఘటనలను ఛందోబద్ధమైన పద్య సాహిత్యం ద్వారా కవి ఉండ్రాళ్ళ రాజేశం అందించిన బాలలార శతకం చరిత్రలో నిలిచిపోతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన బాలలార పుస్తక పరిచయ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సాహిత్యం చాలా గొప్పదని, అట్టి సాహిత్యం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావచ్చని, సులభమైన పద్యాల ద్వారా బాలల కోసం రచన చేసిన రాజేశం రచనలు చాలా గొప్పవన్నారు. త్వరలో జిల్లా సాహిత్య సంస్థల అందరి సహకారంతో చక్కని కార్యక్రమాలు చేద్దామన్నారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్ మాట్లాడుతూ పండిత పామరులకు అర్థమయ్యే విధంగా బాలలార శతకం రాసిన ఉండ్రాళ్ళ రాజేశం అభినందనీయులని రాజేశం రచనలు అందరికీ అర్థమయ్యే విధంగా ఉంటాయన్నారు. జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఎన్నవెల్లి రాజమౌళి మాట్లాడుతూ సాహిత్య కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసే రాజేశం పద్య సాహిత్యంలో రాసిన బాలలార శతకం రచించి ఎనలేని కీర్తి పొందారన్నారు. కృష్ణంవందే జగద్గురు అధ్యక్షులు సింగీతం నంసింహారావు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా కూడా పద్య సాహిత్య రచనల కృషి చేస్తున్న రాజేశం శ్రమ ఎంతగానో ఉందని, ఎందరో యువ కవులను ప్రోత్సహించే రాజేశం బాలసాహిత్యంలో మరింతగా కీర్తి గడించాలన్నారు. కవి, గాయకులు వరుకోలు లక్ష్మయ్య బాలలార శతక పద్యాలను లయబద్ధంగా, అర్థవంతంగా వివరించి పద్యగానం చేసి అలరించారు. యువ కవి ఆదిమూలం చిరంజీవి ఆద్యంతం సభను అలరిస్తూ బాలలార శతక గ్రంథ విశేషాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు దాసరి రాజు, కవులు బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, ఉండ్రాళ్ళ తిరుపతి, నాగసాని రవీందర్, ఎడ్ల లక్ష్మి, ఉస్మాన్, బాలచంద్రం, అనిశెట్టి సతీష్ కుమార్, ఆకుల హరిదాస్, శాడ వీరారెడ్డి, డబ్బికార్ సురేందర్, గైని శ్రీనివాస్, గంగాపురం శ్రీనివాస్, కాల్వ రాజయ్య, మిట్టపల్లి పర్శరాములు, రాచకొండ భూపాల్, చందా రాజేశం పాల్గొన్నారు.

యాసంగి పంటలకు సాగునీటి శాఖ సమాయత్తం..

- నవతెలంగాణతో మల్లన్న సాగర్ డీఈ చెన్న శ్రీనివాస్





నవతెలంగాణ-తొగుట

మల్లన్న సాగర్ డీఈ చెన్న శ్రీనివాస్ ఆదివారం నవతెలంగాణతో మాట్లాడూతూ.. దశాబ్దాలుగా సాగునీటి వసతి లేక బీడుబారిన దుబ్బాక భూములకు గోదావరి జలాలను ప్రతి ఎకరాకు అందించాలనే ధృడ సంకల్పంతో ఉన్న ప్రభుత్వం మల్లన్న సాగర్ ప్రాజక్టుకు నిర్మాణం చేసిందన్నారు. మల్లన్నసాగర్ కింద ఉన్న కాలువలు, చెరు వుల ద్వారా రైతులకు ప్రతి ఎకరాకు సాగునీరు అందిం చడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుం దన్నారు. దానిలో బాగంగా ఈ ఏడాదిలో 16.54 టీఎంసీల గోదావరి జలాలు మల్లన్న సాగర్‌లోకి ఎత్తిపోతల ద్వారా నింపామని తెలిపారు. అప్పటికే నిలువ ఉన్న నీటితో కలిపి ప్రస్తుతం మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో 19.54 టీఎంసీలు నిలువ ఉన్నాయని, రాబోయే యాసంగి, వానాకాలం పంటల కోసం ఈ సీజన్‌లో గోదావరి జలాలకు వచ్చిన వరదను కడెం ప్రాజెక్టు, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోనుంచి మధ్య మానేరుకు మళ్లించి అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్ల న్న సాగర్ రిజర్వాయర్లలో నీటిని తరలించి నిలువ చేశా మన్నారు. మల్లన్న సాగర్‌లో మొదటిగా 2020 మే12 తేదీన నీరు పంపిణీ మొదలై గత 5 ఏండ్ల కాలంలో మొత్తం 58.50 టీఎంసీల నీరు నిలువ చేశామని, 12వ ప్యాకేజీలో బాగమైన ఒక్క దుబ్బాక కాలువ ద్వారానే గత 5 ఏండ్లుగా దుబ్బాక, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాల్లో గొలుసు కట్టు చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు వాగుల ద్వారా ప్రతి ఏడాది 95 చేరువులు, కుంటలు, చెక్ డ్యాములు నింపు తున్నామన్నారు. ప్రస్తుతం 3 నియోజకవర్గాల్లో పాక్షికంగా పూర్తి అయిన కాలువల ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని, పాక్షికంగా పూర్తయిన కాలువల నుంచి రైతులు నేరుగా నీటిని పంపింగ్, పరోక్ష పద్ధతుల ద్వారా వినియోగిం చుకుంటూ ఈ ప్రాంత రైతులు పంటలు పండించు కుంటూ లబ్ది పొందుతున్నారు. ప్యాకేజీ 12 కింద ఒక్క దుబ్బాక కాలువ నెట్‌వర్క్ ద్వారానే గత 5 ఏండ్లల్లో మొత్తం 9.170 టీఎంసీల నీరు సరఫరా చేశాం. రిజర్వాయర్లు, గొలుసు కట్టు చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నింపడం ద్వారా భూగర్భ జలాలు గతంలో 75 అడుగుల లోతులో ఉన్నవి నేడు 30 అడుగులు తగ్గి 45 అడుగులకు చేరాయి. తద్వార బోర్లు ఎక్కడ ఎండిపోకుండా సాగుకు అవసరమైన నీరు సమృద్ధిగా అందుతున్నాయని చెప్పారు. మల్లన్న సాగర్ నుంచి దుబ్బాక ప్రధాన కాలువ మొత్తం 46.675 కి.మీ పొడవు కలిగి ఉండి 17 డిస్ట్రిబ్యూటరీ కాలువల నెట్ వర్క్‌ను కలిగి ఉన్నాయని, వీటి మొత్తం పొడవు 103 కిలో మిటర్లు. డిస్ట్రిబ్యూటర్ కాలువలు 35 కిలోమీటర్ల వరకు పూర్తి అయ్యాయి అన్నార. మిగతా నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. డిస్ట్రిబ్యూటర్ కాలువలు మొత్తం పూర్తి అయిన తరువాత 12వ ప్యాకేజీలో బాగంగా దుబ్బాక, సిద్దిపేట, సిరిసిల్లా, గజ్వేల్ 4 నియోజకవర్గాలకు 1.25లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేసేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాలువలు త్రవ్వకానికి భూసేకరణ అవరోధాలను త్వరిత గతిన పరిష్కరించి మిగతా భూమిని సేకరించి ప్రాజెక్ట్ కింద నిర్దేశించిన ఆయకట్టుకు నీరందించడానికి ప్రభుత్వ ఆదేశానుసారం అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాలువ నిర్మాణం కోసం భూమి ఇవ్వడానికి రైతులు పరిహారం విషయంలో కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులకు మెరుగైన పరిహారం అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తు త్వరలో ప్రభుత్వం అందుకు తగిన అన్ని చర్యలు తీసుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి గీత పోటీలకు 'అక్షర'

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గత కొద్దిరోజుల క్రితం జిల్లా స్థాయి గీత పోటీలను నిర్వహించగా జగదేవపూర్‌లో గల అక్షర పాఠశాల నుంచి విష్ణుప్రియ, జ్ఞానశ్రీ, ప్రణయ్‌లు జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. కాగా ఆదివారం సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర పోటీల్లో కూడా అక్షర పాఠశాల విద్యార్థి విష్ణుప్రియ ఎంపికై రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారు. సిద్దిపేట స్థాయిలో జ్ఞానశ్రీ మూడో స్థాయిలో నిలవగా ప్రణయ్ పాలొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకువచ్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.



పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడిగా సురేష్

నవతెలంగాణ-కోహెడ

పద్మశాలీ సేవా సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా గోవిందు సురేష్, ప్రధాన కార్యదర్శిగా ఆకుబత్తిని సురేష్‌ను సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయంలో పద్మశాలీ కులస్తులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామశాఖను ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా కొండబత్తిని రాజలింగం, సహాయ కార్యదర్శిగా నరాల అశోక్, కోశాధికారిగా గాదాసు శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా కొండ ప్రశాంత్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సంఘ సభ్యులు, పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



నవతెలంగాణ-ములుగు

అక్రమంగా తరలిస్తున్న 16 పశువులను(బర్రెలను) పట్టుకుని పోలీస్‌లకు అప్పగించిన బీజేపీ శ్రేణులు. గజ్వేల్ నుంచి అక్రమంగా హైదారాబాద్ తరలిస్తున్న పశువులను ఆదివారం మండల పరిదిలోని వంటిమామిడి చెక్ పోస్ట్ వద్ద బీజేపీ శ్రేణులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పశువులను ఎలాంటి అనుమతులు లేకుండా ఒకదానిపై ఒకటి కుక్కి తరలించడం బాధాకరమని వారన్నారు. ఇలాంటి అక్రమ తరలింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పశువుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బట్టు ఎల్లేందర్ రెడ్డి, దుర్గం మహేశ్ గౌడ్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీకాంత్, సత్యనారాయణ, తీగుల్ల రవితో పాటు తదితరులున్నారు.

ప్రశంసా పత్రం అందుకున్న కరాటే చీఫ్ కోచ్



నవతెలంగాణ-చేర్యాల

కేరళ రాష్ట్రం త్రిశూర్ జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో గత నెల 29, 30 తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే సెమినార్‌లో 12 దేశాల నుంచి 1000 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కరాటే చీఫ్ కోచ్ సెన్సాయి ఎం.ఎస్ పాషా ఉత్తమ ప్రతిభ కనబరిచి వరల్డ్ గ్రాండ్ మాస్టర్ సుసుకి షిహాన్ మాసావో కగావా (నైన్త్ డన్ బ్లాక్ బెల్ట్) జపాన్ చే ప్రశంస పత్రాన్ని అందుకున్నట్లు పాషా తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వివిధ కేటగిరీల్లో తమ విద్యార్థులు తెలంగాణకు చెందిన సొప్పరి ఎలా దాసు, విజ్జగిరి ప్రభాకర్, సదా బోయిన మహేష్, ఆస్మా తరానుమ్, మిర్జా ఆహాద్ అలీ, హరిబా హుస్సైన్, మాహేర మిరాజ్, లోకేష్, రితీష్, చొప్పరి ఆదిత్య, జయ వర్షిత్ రెడ్డి, పూజ, కోమల్, స్నేహ రెడ్డి, రాజ్యలక్ష్మి, హారిక వివిధ ప్రశంస పత్రాలను అందుకున్నారని తెలిపారు.

రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మిట్టపల్లి రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు మల్లారెడ్డి తెలిపారు. అధ్యక్షులుగా మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ప్రతాప్ రెడ్డి, కోశాధికారిగా బాల్ రెడ్డిని ఎన్నుకోవడంతోపాటు డైరెక్టర్లుగా తిరుపతిరెడ్డి, కనుకరెడ్డి, రాజిరెడ్డి, సంతోష్ ,దేశమాంతరెడ్డి, నర్సింహారెడ్డి ఎన్నిక కాగా గౌరవసలహాదారులుగాసంజీవరెడ్డి, ,ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాంరెడ్డి ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు తెలిపారు.

వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తాలో ఆదివారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సీనియర్ నాయకులు జగ్గయ్య గారి శ్రీహరి సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని అమావాస్యనాడు అన్నదానం నిర్వహిస్తే పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సిద్ధి బిక్షపతి, కొమురవెల్లి సుధాకర్, అయిత సత్యనారాయణ, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్, దొంతుల సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, రుక్మయ్య, కైలాస ప్రశాంత్, ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయంలోనే సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు అవుతున్నాయని చెప్పారు. రైతురుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు పథకాలతో విజయపథంలో దూసుకుపోతున్న సక్సెస్ అయిందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉండి అభివృద్ధి చేయడంలో ముందుకు సాగుతూందన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా చేయడం అభినందనీయమని చెప్పారు. రైతులు సంతోషంతో పాల్గొనాలని తెలిపారు.

ప్రభుత్వం క్రీడా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

-కాంగ్రెస్ నాయకులు, హైకోర్టు న్యాయవాది గడ్డం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందని, ఆ యూనివర్సిటీకి గ్రామీణ క్రీడాకారులను పంపించడమే తన లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు, హైకోర్టు న్యాయవాది, సీఎం క్రికెట్ కప్పు టోర్నీ నిర్వాహకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం చిన్న కోడూర్, రాముని పట్లల మధ్య జరిగిన మ్యాచ్‌లో చిన్నకోడూర్ గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పవన్, టీం 46, రైజింగ్ స్టార్స్ లక్ష్మీదేవి పల్లిల మధ్య జరిగిన మ్యాచ్‌లో రైసింగ్ స్టార్స్ లక్ష్మీదేవిపల్లి గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సంపత్ గౌడ్, విలేజ్ రాయల్స్, యంగ్ స్టార్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విలేజ్ రాయల్స్ గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సంతోష్, ఎల్ఆర్‌పీ 11, లైన్స్ టీం మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎల్ఆర్‌పీ 11 గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జై నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గురుకులాలపై బీఆర్ఎస్ కుట్రపూరిత ఆరోపణలు

-కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

గురుకులాలపై బీఆర్ఎస్‌ది ముమ్మాటికి కుట్ర పూరితమైన ఆరోపణలని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం పోయిందన్న ఫ్రెస్టేషన్‌తో ప్రజల్లోకి ఏ అంశంతో వెళ్లాలో తెలియక, చిన్నపిల్లల మరణంపై కూడా బీఆర్ఎస్ రాజకీయం చేయడం వారి కుట్ర పూరిత మనస్తత్వానికి నిరూపణని, తన రాజకీయ లబ్ది కోసం, రాజకీయ మనుగడ కోసం శవాల మీద రాజకీయాలకు బీఆర్ఎస్ ఒడి కట్టడం దారుణమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్యదర్శిగా కొనసాగిన కాలంలో తనకు అనుకూలమైన వారికి టెండర్లు వచ్చేలా చేశారని, ఇందులో పెద్ద మొత్తంలో చేతులు మారాయని అన్నారు. ప్రవీణ్ కుమార్ పలు గురుకులాలో, ఇతర సంస్థల్లో అసిస్టెంట్ కేర్ టేకర్ పేరుతో తన అనుచరుల ను నియమించారని, ప్రభుత్వం నుంచి అనుమతి లేకున్నా నియమాంచారని, ఇప్పుడు వాళ్ళు ప్రభుత్వంనకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని అన్నారు. వివిధ గురుకులాల్లో అవినీతి ఆరోపణలు ఉన్న వ్యక్తుల ను నియమించారని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, ప్రజా ప్రభుత్వం అని, సీఎం రేవంత్ ప్రభుత్వం విద్య కు, వైద్యం నకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముదం లక్ష్మీ, రాష్ట్ర మైనార్టీ నాయకులు కలి యుముద్దీన్, సీనియర్ నాయకులు దాస అంజయ్య, గోపికృష్ణ, వహీద్ ఖాన్, బుచ్చిరెడ్డి, షాబుద్దీన్, మంద పాండు, వహాబ్, ఎర్ర మహేందర్, వెంకట్ రెడ్డి, మున్నా, అజ్మత్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలైన విద్యార్థులకు బహుమతులు



నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ ప్రభుతం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆదివారం మునిపల్లి మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల విద్యాధికారి భీం సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 60 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో హారిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపల్లి, సాహితి మోడల్ స్కూల్ మునిపల్లి , బసవేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపల్లి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భీంసింగ్, ఉపాధ్యాయులు రమణ , పీఆర్ టియు మండల ప్రధాన కార్యదర్శి గంధం మల్లికార్జున్ తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందించారు.

ఆ'ధారం' తెగిందో..ప్రమాదమే..!

- ప్రమాదపుటంచునా బేగంపేట పాఠశాల ఇనుప ప్రధాన ద్వారం
- తక్షణం మరమ్మతులు చేపట్టాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి





నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణంలోకి విద్యా ర్థులు, బోధన సిబ్బంది వెళ్లేందుకు ఏర్పాటుచేసిన ఇనుప ప్రధాన ద్వారం తేలికపాటి తాడు ఆధారంతో వేళాడుతోంది. భారీ బరువుతో కూడిన పాఠశాల ఇనుప ప్రధాన ద్వారం తేలికపాటి తాడు ఆధారంతో వేళాడుతుండడం అభంశుభం తెలియని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రమాదకరంగా వేలాడుతున్న పాఠశాల ఇనుప ప్రధాన ద్వారానికి మరమ్మతులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్యం ప్రియులకు అడ్డాగా...

పాఠశాలల ప్రధాన ద్వారానికి మరమ్మతులు చేపట్టకపోవడంతో రాత్రి సమయంలో పాఠశాల ఆవరణం మద్యం ప్రియులకు అడ్డాగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు నిఘా పెట్టి మద్యం ప్రియులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

పర్యవేక్షించి మరమ్మతులు చేపడుతాం..

పాఠశాల ఇనుప ప్రధాన ద్వారానికి ఇటీవల నూతనంగా రంగులు వేశారు. ప్రమాదకరంగా మారిన ప్రధాన ద్వారాన్ని గమనించలేదు. నేడు పాఠశాలను పర్యవేక్షించి ప్రధాన ద్వారం మరమ్మతులపై చర్చి స్తాను. త్వరితగతిన మరమ్మతులు చేపట్టేల కృషి చేస్తాను.

-పైడిపాల రమ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్, బేగంపేట

ఎస్సీ వర్గీకరణతోనే న్యాయం..

- ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి

నవతెలంగాణ-బెజ్జంకి

దేశ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పునకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఉద్యోగ నియామకాలు చేపడితేనే న్యాయం చేకూరుతుందని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉద్యోగులతో ఏర్పాటుచేసిన సమావేశంలో యాదగిరి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కృషితోనే దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువరించిందని, ఎస్సీ వర్గీకరణ పూర్తి స్థాయిలో అమలయ్యేల సమాయత్తమవ్వాలని సూచించారు. జిల్లా ఇంచార్జీ మరాఠి సంతోష్, స్థానిక నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రజా పాలన కాదు.. పాపిష్టి పాలన



నవతెలంగాణ - సిద్ధిపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా పాలన అని చెప్పి దగా పాలన చేస్తున్నారని, వారు చేసేది విజయోత్సవాలు కాదు వంచన ఉత్సవాలని, ప్రజా పాలన కాదని, పాపిస్టుల పాలనా అని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పాల సాయిరాం, పార్టీ సీనియర్ నాయకులు గుండు భూపేష్ ఆరోపించారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారుమాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో అమలు కాని హామీలు ఇచ్చి, అవి నెరవేర్చకపోగా విజయోత్సవాల పేరిట ప్రజాదనం వృధా చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని పూర్తిగా నెరవేర్చిందో ప్రజలకు చెప్పాలన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను వంచన చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. విజయోత్సవ సభలలో వారు ఏం చేశారనేది మాట్లాడేందుకు ఏమీ లేక బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు మెచ్చే పరిపాలన చేయాలని హితువు పలికారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు సాయన్నగారి సుందర్, సాయి ఈశ్వర్ గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ సయ్యద్, బీ ఆర్ఎస్ నాయకులు మోహిజ్, నాగరాజు, రమేష్, గుజ్జ రాజు, హైమద్, బండి శ్రీకాంత్, రాజశేఖర్, భానుచందర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ పోటీలు



నవతెలంగాణ-మర్కుక్

ప్రజాపాలన-ప్రజా విజయోత్సవంలో భాగంగా మండల స్థాయి పోటీలను దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "పునరుత్పాదకా ఇందన వనరులు " అను అంశం పై వ్యాస రచన పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను మండల విద్యాధికారి వెంకట్ రాములు అభినదించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవరెడ్డి, వెంకట నర్సింహారెడ్డి, సుభాష్ చందర్ ,తదితరులున్నారు.

తొవ్వపాతదే-నేనేకొత్త



నవతెలంగాణ - రాయపోల్

తొవ్వ పాతదే
నేనే కొత్త
మనుషులు పాతోళ్లే
నాకు కొత్తగా అగుపిస్తుర్రు
ఎన్నేన్నో యాదులు మనాదిల
పొరలు పొరలుగా కదులుతున్నయి
మట్టేగలిసి మాయమైన రూపాలు
మనసుతో ఎడతెగని ముచ్చటవెడుతున్నయి
రాజేసుని గుడిసుట్టు తైదదుంకు సల్లుకుంట
ఉరుకులాడిన రోజులు పొరలుపొరలుగా
మనసు తెరలను దించుతున్నయి
ఎన్ని గుండెలమీద నడక నేర్చుకున్ననో
కండ్లముందట కాలం సుడులు తిరుగుతున్నది
కీసల ఏసుకొమ్మని తాతా ఇచ్చిన చారాణ
పాయలుపాయాలుగా జ్ఞాపకాలను పారిస్తుంది
భుజాల మీద ఎక్కువ భూమి మీద తక్కువ
ఆటాలాడిపిచ్చిన మామల మంచితనం
మదిల అపురూపంగా దాసుకున్న
పెద్దలుపెద్దలుగా కెలిగిచ్చుకొనితిన్న మన్ను
ముసిముసిగ నవ్వుతున్నసప్పుడు
డబల్ రొట్టే కోసం
దుమ్ములవడి పొర్లాడిన తీరు
అణువణువును పులకరింపజేస్తుంది
రొయ్యలపులుసు కాశినపుడళ్ల
నేను జేసే మురిపెం సుశీ
పులకరించిపోయె బక్క కిట్టవ్వ
ఉద్దరాశిపూలశెట్టను సూశీ
జెడ అల్లుమని గావురం శేసినపుడు
గమ్మతికోసం జుట్టుకట్టిన అత్తలు
ఊటసెలిమె ఊరినట్టు యాదులెన్నో
మనాదిల కదులుతున్నాయి
పసితనం రాకున్నమయేగానీ
పసిమనసు మళ్ళోస్తే మంచిగుండు
జ్ఞాపకాలు గూడ పాతవే
నాకే కొత్తగ అనిపిస్తున్నయి
కండ్లళ్ల నీళ్లు సుడులు
సుడులుగా తిరుగుతున్నయి
మనసున్న మనుషులల్ల గిన్నేండ్ల నుంచి
కలిసి తిరుగనందుకు కలిసి బతుక నందుకు
ఎంత ఉరుకులాడిన మంట్లెకే అని తెలిసికూడా
ఉరుకుడు మరువని తరమొల్లం కదా
కోత తప్పదని తెలిసిన మ్యాకలమేపినట్టు.....

చెన్న రాజు, సిద్దిపేట జిల్లా
9908010610

అమరుడు పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి



నవతెలంగాణ-మర్కుక్

మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరుడు పోలీసు కిష్టయ్యకు 15వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని చేబర్తి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చేబర్తి మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడు పోలీసు కిష్టయ్య తెలంగాణ జాతి విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించారని వివరించారు. అమరవీరుల త్యాగాలను స్మరించడం అంటే వారి ఆశయాలను కొనసాగించడమేనని, వారి ఆశయ సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ముదిరాజులను బీసీ 'డి 'నుండి బీసీ 'ఏ'లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుర్రాల సురేష్, దేశమైన నర్సింలు, తోట సాయిలు, అంజనేయులు, సత్యం, యాదగిరి, రమేష్, కిష్టయ్య తదితరులున్నారు.

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం కార్యాలయ ఆవరణలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం కార్యదర్శి యాట యాదగిరి, చేర్యాల పట్టణ అధ్యక్షులు చింతల రవి, సొసైటీ అధ్యక్షులు యాట నాగయ్య, పుల్లన్న గారి బిక్షపతి, చెక్క మల్లేశం, యాట బిక్షపతి, సింగర బోయిన రవి, జలగడుగుల వెంకటేశం, పొన్నం పరమేశ్వర్, పిట్టల స్వామి పాల్గొన్నారు.



పట్టుబడ్డ ద్విచక్ర వాహనం వేలం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలో ఇటీవల అక్రమంగా గుడుంబాను హెూండా డ్రీమ్ యుగ ఏపీ 28 డీయు 5408 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా పట్టుకున్నట్లు చేర్యాల ఎక్సైజ్ ఎస్ఐ సురేష్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఐ సురేష్ విలేకరులతో మాట్లాడుతూ పట్టుకున్న వాహనాన్ని ఈ నెల 3న మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో అధికారుల సమక్షంలో వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు వాహన రేటులో 25 శాతం నగదు రూపంలో వేలానికి ముందుగా జమ చేసి వేలంలో పాల్గొనాలని, వాహనం కనీస ధర రూ.6 వేలు ఉంటుందన్నారు.

1974 బ్యాచ్ గ్రాడ్యువేట్ల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-సిద్దిపేట

1974లో సిద్దిపేట డిగ్రీ కళాశాలలో గ్రాడ్యువేషన్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనము, 50 ఏండ్ల స్వర్ణోత్సవ సంబరాలు ఈనెల 20న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు స్వర్ణోత్సవ కమిటి వేదిక సభ్యులు అమ్మన చంద్రారెడ్డి, చొప్పదండి హరిశ్చంద్రలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ 20న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు స్వర్ణోత్సవాలు జరుగునని తెలిపారు. 50 ఏండ్ల క్రిందట విద్యనభ్యసించిన 1974 డిగ్రీ బ్యాచ్ మిత్రులు ఇట్టి అపూర్వ అవకాశాన్ని వినియోగించుకొని, కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు.

మాలల సింహగర్జనకు భారీగా తరలిన మాలలు



మద్దూరు



నంగునూరు



తొగుట



బెజ్జంకి



రాయపోల్



హుస్నాబాద్‌రూరల్



తొగుట



గజ్వేల్

నవతెలంగాణ-మద్దూరు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాల మహానాడు సింహ గర్జనకు మద్దూరు మాల మహానాడు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మానాడు అధ్యక్షులు బొప్ప నాగయ్య, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తలపెట్టిన మాలల సింహగరనకు భారీ సంఖ్యలో తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాల మహానాడు ఆధ్వర్యంలో అక్టోబర్ 25న భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు చేపట్టిన పాదయాత్ర పూర్తిచేసుకున్న సందర్భంగా చేపట్టిన మాలల సింహగర్జన సభకు ఆదివారం హుస్నాబాద్ నుంచి మాలలు పెద్ద సంఖ్యల తరలి వెళ్లారు. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, నియోజకవర్గం కన్వీనర్ అరే కిషోర్ నేతృత్వంలో సింహ గర్జన సభకు మద్దతుగా మాల మహానాడు నాయకులను తరలించారు. హుస్నాబాద్ పట్టణం, మాలపల్లి, గాంధీనగర్, పోతారం ఎస్ తోపాటు పలు గ్రామాల నుంచి బస్సులలో వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాలల సింహగర్జనకు హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలి వెళ్తున్నామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం దళితులం ఐక్యం కావాలన్నారు. మాలలు ఎవరికి వ్యతిరేకం కాదని, దళిత గిరిజన బహుజనుల పైన జరిగిన దాడులకు వ్యతిరేకంగా ముందుండి పోరాటం చేసిన చరిత్ర మాలలదని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ, పునర్ పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జాల శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ కన్వీనర్ సోముల బాలయ్య, బూరుగు కృష్ణస్వామి, సావుల వెంకటస్వామి, మహిళను పాల్గొన్నారు.

నంగునూరు : సింహ గర్జన సభకు నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి మాలమహానాడు ప్రతినిధులు ఆదివారం తరలి వెళ్లారు. నంగునూరు మండల కేంద్రంలో నంగునూరు మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల ఛలో హైదరాబాద్ అంటూ నినాదాలతో మాలల సింహ గర్జన సభకు వెళ్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు ఒకటి 2024న వచ్చిన సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఏబీసీడీ వర్గీకరణ జరపరాదని ఇది రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. మాలలపై జరుగుతున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట మండల అధ్యక్షుడు దాసరి రమేశ్, సోషల్ మీడియా అధ్యక్షులు రాగుల కృష్ణ, జిల్లా కన్వీనర్ అల్లిబిల్లి నర్సింగారావు, కుల పెద్ద మనుషులు బడె రాజయ్య, రాగులు ఎల్లదాస్, పులి రవి, మహేందర్, బడె సాంబయ్య, రాగుల అశోక్, నరేశ్, ప్రమోద్, కల్లాటి రమేశ్, కిషోర్, బోజు నాగరాజు, తదితరులు హాజరైనారు.

తొగుట: హలో మాల ఛలో హైదరాబాద్ మహా సింహ గర్జనకు నాయకులు తరలి వెళ్కారు. ఆదివారం మండల పరిధిలోని లింగంపేట గ్రామం నుంచి సీనియర్ నాయకులు మంగ నర్సింలు ఆధ్వర్యంలో మహా సింహ గర్జనకు గ్రామ నాయకులతో మండల సీనియర్ నాయకులు మంగ యాదగిరి, మల్లయ్య, దినేష్, మురళి, భూపాల్ తదితరులతో కలిసి తరలి వెళ్కారు.

మండల అధ్యక్షులు మదాసు అరుణ్ కుమార్ అధ్వర్యంలో: ఛలో హైదరాబాద్ మలల సింహా గర్జనకు తరలి వెళ్లినట్లు మాల మహానాడు మండల అధ్యక్షుడు మదాసు అరుణ్ కుమార్ తెలిపారు. ఆదివారం హాలో మాల ఛలో హైదరాబాద్ మలల సింహా గర్జనకు మండలం నుంచి మలలు అధిక సంఖ్య వెళ్ళమన్నారు. తరలి వెళ్ళిన వారిలో బయల్దేరిన వెళ్లిన సీనియర్ నాయకులు కుంబాల రవి, మంగ యాదగిరి, నర్మేట రాజు, గౌరారం మల్లేశం, మన్నె సత్యం, రాస బాలరాజు, బనుచందర్, మండల మల్లయ్య తదితరులు ఉన్నారు.

గజ్వేల్: గజ్వేల్ నుంచి మాల మహానాడు నాయకులు ఆదివారం హైదరాబాద్ పెరెడ్ గ్రౌండ్‌లో జరిగే మాల సింహ గర్జనకు భారీగా తరలి వెళ్లారు. గజ్వేల్ నడి బొడ్డున ఉన్న బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం నికి పూలమల వేసి బయలుదేరారు. కార్యక్రమనికి నేతృత్వం వహిస్తున్న మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ మాలలు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నారు. మాలల చరిత్ర ఎవరు చేరిపివేయలేరు అని మాల ల మీద చేస్తున్న విషప్రచారం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు చిప్పలా యాదగిరి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండారు దేవేందర్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మన్నె కృపందము మాలమహానాడు నాయకులు గంట సత్యనారాయణ , కుక్కల శ్రీనివాస్, ఎడ్ల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి : సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న మాలల సింహగర్జన సభకు ఆదివారం మండలంలోని అయా గ్రామాల మాలలు భారీగా తరలివెళ్లారు. మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై మాల మహానాడు నాయకులు, మాలలు భారీ ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి సింహగర్జన సభకు తరలివెళ్లారు.

రాయపోల్: ఛలో హైదరాబాద్ మాలల సింహగర్జన పరేడ్ గ్రౌండ్ లో నిర్వస్తున్న మాలల ఐక్యత ఆత్మ గౌరవ సభకు రాయపోల్, దౌల్తాబాద్ మండలాల నుంచి భారీగా తరలివెళ్ళడం జరుగుతుందని తెలంగాణ మాల మహానాడు దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బొల్లం రాజేష్, రాయపోల్ మాల మహానాడు మండల నాయకులు దాతర్ పల్లి భాస్కర్ అన్నారు. ఆదివారం రాయపోల్, దౌల్తాబాద్ మండలాల నుంచి సింహా గర్జనకు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మేం ఎవరికీ వ్యతిరేకం కాదని, రాజ్యాంగాన్ని కాపాడాలనే మా పోరాటమని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కుల వివక్ష లేదని ఏ ఒక్కరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీల్లో కుట్రలు ఉన్నాయి. అలాంటి కుట్రలు మాలల్లో ఉండొద్దు అనేది మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట రాజు, గొల్లపల్లి నగేష్, ప్రేమ్ కుమార్, కనకస్వామి, మాల స్వామి, బాల్ నర్స్, మల్లేశం, కిషన్, స్వామి, నర్సింలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.